# బంధుప్రేమ

“సుభద్రమ్మగారూ!” “సుభద్రమ్మ గారూ!”

“ఆ! యెవరు?” అని సుభద్రమ్మగారు లోపలినుంచి అడిగింది.

“నేను కిదూ చైనులను.”

“ఎవరూ? చైనులా! చైనులెవరు?” అంటూ సుభద్రమ్మ వీధి తలుపు తీసి తలుపు చాటుగా నిల్చుని చూచింది. చైనులుగారు పెట్టె బెడ్డింగు లోపల పెట్టించి బండివాడికి బాడుగ యిచ్చి పంపించి చావిడిలోని సోఫాలో కూలబడ్డాడు. ఎవరో కొత్త మనిషి అయితే అంత చనువుగా యింట్లోకివచ్చి కూర్చుంటాడా? ఆయన ఎవరో, తన భర్తవైపు చుట్టమో, స్నేహితుడో అయివుంటాడనుకొని సందేహాంతో నేల చూస్తూ తలుపు చాటున నిల్చున్నది సుభద్రమ్మ.

“అయినా యెంతపని జరిగిందమ్మా! ఆ మధ్య యెప్పుడో జబ్బుగా వుంది వాయిదాకు రాలేను కోర్టువారిని వాయిదా అడగవలసినదని ఉత్తరం రాశాడు. అంతే. ఇంతలోనే యిలా ముంచుకొచ్చిందే! అసలు జబ్బేమిటి? ఎప్పుడు పోయినాడు? సరిగా మందూ అదీ చూశారా?” అని తన భర్త పోయిన విషయాన్ని గురించి వగన్నప్రశ్న అడిగేసరికి, సుభద్రమ్మ యీయన యెవరో తన భర్తవైపు బంధువే అయివుంటాడనుకొని, కంట తడి పెడుతూ, “రెండు నెలలయింది, మందుకేం అన్ని ఆస్పత్రులూ తిరిగారు. అందరి డాక్టర్లను చూశారు. ఆయనకు డబ్బు కేమయినా లోటా? కాని లాభంలేకపోయింది. చివరకు, అవతల మన యింట్లోనే కాపురముంటున్న నారాయణదాసుగారిదగ్గర హోమియోపతి వైద్యం మొదలుపెట్టారు. కొంచెం నెమ్మదించింది అని కూడా అంటూ వచ్చారు. కాని ఒకరోజున అకస్మాత్తుగా తిరగబెట్టింది. సాయంత్రము ఆరు గంటలనుంచి ప్రారంభమై తెల్లవారేసరికి ప్రాణం పోయింది. పాపం, ఆ దాసుగారు తెలవారూ కంట్లో వత్తులు వేసుకొని మార్చి మార్చి మందులిస్తూనే వున్నారు.. కాని ప్రయోజనం లేకపోయింది.” అని కంటతడి పెట్టింది సుభద్రమ్మ.

“అసలు జబ్బేమిటి?”

“అదేదో ఇంగ్లీషుజబ్బు. యేదో గుండె జబ్బట. యీ జబ్బైతే యేమిలెండి ఆయువు తీరిన తరువాత” అన్నది సుభద్రమ్మ.

“అంత కార్డుముక్కైనా రాయలేదేమమ్మా!” అన్నాడు చైనులుగారు యెంతో ప్రేమ ప్రకటిస్తూ.

సుభద్రమ్మకు ఈయన యెవరో అనవాలు దొరకడంలేదు. మాటలనుబట్టి చూస్తే తమకేదో బంధువుగా కనుపిస్తున్నాడు. మీరెవరో తెలియదంటే చిన్నబుచ్చుకుంటారేమో ననుకొని, “ఏమి రాయడమో యేమో! నా దుఃఖంలో నేనుంటే, ఆ దాసుగారు, యెవరికో వ్రాశారో. యెవరికి రాయలేదో తెలియదు. ముందు కాళ్ళు కడుక్కోండి. కాఫీ త్రాగుదురుగాని” అని సుభద్రమ్మ లోపలకు

శ్రీ నీలంరాజు
శ్రీనివాసరావు

పోయి దాసీచేత నీళ్ళు పంపించింది. చైనులు కాళ్ళు కడుక్కొని సోఫాలో కూర్చుని, తుడుచుకుంటుంటే, వంటామె కాఫీ తెచ్చి యిచ్చింది. చైనులు కాఫీ తాగిన తరువాత దాసీ వచ్చి, “బాబుగారూ! స్నానానికి నీళ్ళు తోడమన్నారా?” అని అడిగింది. “కొంచెం ఆగు. భోజనానికి ముందు స్నానంచేసి సంధ్య వార్చుకొని, భోంచేస్తానని అమ్మగారికి చెప్పు” అన్నాడు చైనులు. దాసీది వెళ్ళిపోయింది.

అలా చైనులు ఏదో ఆలోచిస్తూ కూర్చొని వుండగా సరళ చరచర యింట్లోకి వచ్చి సోఫాలో కూర్చున్న కొత్తమనిషిని చూచి కొంచెం తెల్లబోయి పుస్తకాలు బల్లమీద పడేసి లోపలికి పోయి, “అమ్మా! ఆయన ఎవరే?” అని అడిగింది ఆశ్చర్యంగా. సుభద్రమ్మ కేమి చెప్పడానికి తోచక, “ఎవరో మీ నాన్నగారివైపు బంధువులే నిమ్మళంగా తెలుస్తుంది తొందరపడకు” అన్నది.

“నాన్నగారుండగా మన ఇంటికి కెప్పుడూ రాలేదే” అన్నది సరళ.

“ఒసే నేను మాత్రం ఫలానా అని చెప్పలేనా, కొంచెం గుర్రాన్ని కట్టెయ్, నిదానంగా అంతా తెలుస్తుంది” అన్నది సుభద్రమ్మ కొంచెం విసుగ్గా. సరళ మరల ఒకసారి గుమ్మంలోనుంచి ఆయనను చూచి మేడమీదికి పోయింది.

పన్నెండు గంటలకు దాసీ “వంటైయిందట బాబుగారూ! స్నానానికి లేవండి” అని హెచ్చరించడంతో చైనులు స్నానానికి బయలుదేరి, స్నానం ముగించుకొని, దేవుని ఇంట్లో ఒంటిగంటవరకు జపంచేసి వంటలక్క వడ్డిస్తుంటే భోజనానికి కూర్చొని, “పాపం! నావల్ల మీకు కూడా ఆలస్యమైనట్టున్నది” అన్నాడు లాంఛన ప్రాయంగా.

“ఆ దానికేమిలెండి. వారుండగా సాధారణంగా పొద్దుపోతూనే వుండేది. యేమి కావాలో అడిగి వడ్డించుకోండి. వారింటే వారికే మొహమాటకోనేవారు” అన్నది సుభద్రమ్మ వంటయింటి తలుపు చాటుగా నిల్చుని.

“దానికేం ఫర్వాలేదు లెండి. నేనేమీ పరాయివాడనా? భోజనానికి కూర్చుంటే కర్కాటకశాస్త్రి జ్ఞాపకమొస్తున్నాడు. ఒకనాడు మా యింట్లో భోంచేస్తూ తనకు కర్యరిపు వంకాయలంటే యెంతో యిష్టమని ఆనాడు మా యింట్లో వండిన కూరంతా తిన్నాడు. అమ్మాయి యేదీ?” అన్నాడు.

“ఇంకా స్కూలునుంచి రాలేదు.. వచ్చే వేళ అయింది.”

“ఏం చదువుతున్నది?”


“స్కూలు ఫైనలు.”

“ఎక్కడైనా సంబంధాలు విచారిస్తున్నారా?”

“ఎవరు విచారించేవారు. దాని నాన్నగారుండగా యెంతైనా ఖర్చుచేసి దాని పెళ్ళి మహా వైభవంగా చెయ్యాలనుకొన్నారు. కాని ఆ మూడుముళ్ళు పడకుండానే వారు దాటిపోయినారు. ఇంకెవరున్నారు విచారించే వారు” అని మాట్లాడుతుండగా “అమ్మా! అన్నం పెట్టు” అంటూ సరళ వచ్చింది. సరళకు కూడా వంటలక్క వడ్డిస్తే భోజనానికి కూర్చుంది కొంచెం సిగ్గుగా కొత్తమనిషి వుండడంచేత.

“సిగ్గుపడకమ్మా! నీకు నన్ను తెలియదు కాని నేను మీకు కేవలం కావలసినవాడినే. మంచి మొగుణ్ణి తెచ్చి పెళ్ళిచేస్తాను” అన్నాడు చైనులు చలోక్తిగా. సరళ సిగ్గుతో తల వంచుకుంది.

“ఏదో మీబోటివారే యిక పుణ్యం కట్టుకోవాలి. దాని పెళ్ళి భారమంతా బాబుగారి



"ఏదో పాతిక ముప్పై వేలున్నాయని దాసుగారు చెప్పారు. ఆ విషయా లన్నీ ఆయనే చూస్తున్నారు" అన్నది సుభద్రమ్మ కుటుంబ వ్యవహారాలు చెప్పడం యిష్టం లేనట్టుగా

మీదనే పెట్టారు. పాపం! వారు చాలా మంచివారు. శాంతిస్వభావులు" అన్నది సుభద్రమ్మ.

"ఓహో! ఆ డాక్టరుగారా!" అన్నాడు చైనులు.

"అబ్బే! ఆయన డబ్బు తీసుకొని వైద్యం చేసే డాక్టరు కాదు. బీదసాదలకు ఉచితంగానే మందులిస్తుంటారు. ఆయనకు పెద్ద వ్యాపార మున్నది. ఇల్లు కట్టుకోక పోవడం చేత వంద రూపాయలకు మన యిల్లే ఒకటి అద్దెకు తీసుకొని ఇప్పటికి పదిసంవత్సరాలుగా వుంటున్నారు. వారికి మనకు యీ పది సంవత్సరాలలో ఒక మాటగాని, పలుకుగాని లేదు. దాని నాన్నగారికి ఆయనంటే యెంతో గౌరవం. చివరి మాటగా, 'దిక్కులేని దానివి. పిల్ల వున్నది. దాసుగారినే నమ్ముకో' అని పిల్లను దాసుగారికి ఒప్పగించి పోయినారు. అప్పటినుంచి మా సంసార భారం కూడా వారే మోస్తున్నారు" అన్నది సుభద్రమ్మ.

చైనులు భోంచేస్తూ యేమో దీర్ఘంగా ఆలోచిస్తూ, "ఆయన మన కేమన్నా చుట్టమా?" అని అడిగాడు. "కాదు, మా వారికి కేవలం స్నేహం తప్ప యెలాంటి బంధుత్వమూ లేదు" అన్నది సుభద్రమ్మ.

చైనులు భోంచేసి చేయికడుక్కొని చావడిలో సోఫాలో కూర్చుంటే దాసీ తాంబూలాల పళ్ళెం తెచ్చి ముందువుంచి పోయింది.

తాంబూలం వేసుకుంటూ చైను లేదో ఆలోచిస్తున్నాడు. అక్కడున్న మంచం వాల్చుకొని, ప్రయాణ బడలిక తీరేదాకా కొంచెం విశ్రాంతి తీసుకుందామని పడుకొని నిద్ర పట్టించాడు.

"బాబుగారూ! కాఫీ తీసుకోండి అయిదు కావస్తున్న"దని దాసీ నిద్ర లేపింది. చైనులు చిరాకుగా మంచంమీదనుంచి నిదలేచి కాళ్లు ముఖం కడుక్కొని వచ్చి కాఫీ తీసుకొని బట్టలు వేసుకొని, బయటకు బయలుదేరుతుంటే సుభద్రమ్మగారు "రాత్రికి కూడా యిక్కడికే వస్తారండి" అన్నది. ఆయన వుంటాడో వెళతాడో తెలుసుకోలేదను.

చైనులు "అబ్బే! ఎక్కడికి వెళ్ళను. కొంచెం అలా షికారుకు వెళ్ళివస్తా"నంటూ వీధిలోకి పోయ్యాడు.

సుభద్రమ్మగారు నిట్టూర్పు వేసుకొంటూ మనస్సులో చాలా బాధపడుతున్నది. ఆయన నెవరో తనకు తెలియదు. తన కుటుంబ వ్యవహారాలన్నీ ప్రేమతో సహా చెబుతున్నాడు. బంధువే అయివుంటాడేమో! అసలా మగ దిక్కులేని సంసారం. యేమన్నా కొంటాడో యేమో తెలియదు. ఇంట్లో వున్న దల్లా తనూ ఆ పిల్లాను. రాత్రి తొమ్మిదయిందంటే నౌకర్లంతా వెళ్ళిపోతారు. పరాయి మగవాణ్ణి యింట్లో వుంచుకొని రాత్రి గడపడం యెలాగా అని అనేక సందేహాలతో బాధపడుతూ, దాసీని, వంటలక్కను ఆ రాత్రికి అక్కడే పడుకోమని బతిమలాడుకొంది. రాత్రి తొమ్మిది గంటలకు చైనులు మామూలుగా భోజనానికి కూర్చున్నాడు. భోజనాలదగ్గర మళ్ళీ యేవో కుటుంబ వ్యవహారాలు వచ్చాయి.

"అయితే యింతకూ విలువ యేమైనా వుందా!" అన్నాడు చైనులు.

"ఏదో పాతిక ముప్పై వేలున్నాయని దాసుగారు చెప్పారు. ఆ విషయాలన్నీ ఆయనే చూస్తున్నారు" అన్నది సుభద్రమ్మ కుటుంబ వ్యవహారాలు చెప్పడం యిష్టం లేనట్టుగా.

"ఇంకా యెక్కువగానే వుండాలి. [illegible] చేతనంటే రావలసిన బాకీలు పాతిక ముప్పై వేలు దాకా నేనే రాబట్టి పంపించాను. అన్నాడు చైనులు మాటలు రాబట్టడానికి.

(మిగతా 62 వ పేజీలో)

ఓనాడు ఆగా దుకాణానికి వచ్చాడు. ఫారిస్ బాగా తాగి "ఓరీ నీచుడా! మహమ్మదీయుడవై సారా తాగుతావా?" అని అరిచాడు.

ఆగా ఫారిస్‌ను తన్నాలని వచ్చి కాలు జారిపడి చచ్చాడు. ఫారిస్ తరువాత తెలివి తెచ్చుకొని పశ్చాత్తాపపడి ఆగాను కూడా ఒక పీపాలో వేసి సారాయితో నింపాడు. యిదివరకటి రెండు శవాల ప్రక్కగా ఈ శవం పీపాను పెట్టాడు. ఆగా భృత్యులు వచ్చి ఆగా కనబడటం లేదని అడిగారు. అంతకు ముందు ఫారిస్ ఆగా గుర్రాన్ని కత్తితో పొడిచి గాయపరిచి వదిలాడు. అది చూచి ఆగా యింటిలోనివారు ఆగా బాగా తాగి చచ్చి వుంటాడని తలచారు. ఫారిస్ సారాయికి మంచి పేరు వచ్చింది.

ఓనాడు రాజు వచ్చి ఫారిస్ వద్ద వున్న సారాయి చూచి ఆ శవం వున్న మూడు పీపాలు ఫారిస్‌కు ఎంతో డబ్బు యిచ్చి కొన్నాడు. ఫారిస్ తిరిగి భయంతో కొట్టు కట్టేసి ఒక ఓడలో వేరే ప్రదేశానికి ప్రయాణమయ్యాడు. గాలి వ్యతిరేకంగా వుండడం మూలాన ఆ నావ తిరిగి అదే పట్టణానికి వచ్చింది. రాజు ఫారిస్‌ను శిక్షింపదలచి ఆతడు ఓడలో ప్రయాణమై పోయాడని హార్బరుకు వచ్చాడు. ఆ ఓడ తిరిగి అక్కడే వుండటం చూచి ఆ ఓడలో పరీక్ష చేయదలిచాడు. ఫారిస్ ఆ ఓడ నావికుని సహాయంతో తాను కూడా ఒక పీపాలో దాక్కున్నాడు. రాజు అతనిని పట్టలేక తిరిగి వెళ్ళిపోయాడు. నావ సముద్రం మధ్యకు వచ్చింది. ఆ ఓడ నావికుడు ఫారిస్‌ను చంపి ధనాన్ని దొంగలించాలని తలచి అతనిని సముద్రంలో పడవేశాడు. ఫారిస్ ఆహారం లేక కృశిస్తూ ఆ పీపాలోనే సజీవంగా వున్నాడు. చివరకు ఒక రోజు ఒక తీరాన్ని చేరుకున్నాడు. అక్కడ దొంగలు ఆ పీపాను బద్దలు కొట్టి అతనిని బయటకు తీశారు. ఫారిస్ తాను ప్రయాణం చేసిన నావకూడా అక్కడ వుండటం చూసి ఆశ్చర్యపోయాడు. ఆ నావికుడు వాళ్ళు చచ్చారని, దొంగలు ఆ పడవను పట్టుకున్నారని తెలుసుకున్నాడు. ఫారిస్ దొంగలకు తన కథ చెప్పాడు. వారు ఫారిస్‌ను చంపకుండా అతనిని జినోవా నగరానికి తీసుకుపోయారు. అక్కడ వారు అతనిని బానిసగా అమ్మివేశారు. ఫారిస్ చిరకాలం సుఖంగా బ్రతికి మరణించాడు.

(ఒక ఆంగ్ల కథ ఆధారంగా)

# ★ బంధు ప్రేమ ★

(30 వ పేజీ తరువాయి)

ఈ మాటతో సుభద్రమ్మ షైనులు గారికి కుటుంబ వ్యవహారాలన్నీ తెలుసును కనుక పరాయివాడై వుండడు చుట్టమే అయి వుంటాడనుకున్నది. భోజనాలైన తరువాత అతిథికి క్రింద హాలులో పక్క వేయించి ఆడవాళ్ళంతా పైకిపోయి పడుకున్నారు. ఆ రాత్రంతా షైనులు గారికి నిద్రపట్టలేదు. యెలాగో వోలాగ తను చాలా దగ్గరచుట్టమని సుభద్రమ్మను నమ్మించగలిగాడు. కాని ఆ స్థిపాస్తుల గుట్టుమట్టున్నీ మాత్రం ఆమె చెప్పడంలేదు. అదిగాక ఆ కుటుంబంలో అందరికీ దాసుగారిమీద విపరీతమైన నమ్మకం వున్నట్లు స్పష్టపడింది. అందుచేత నిదానంగా అన్ని విషయాలు తెలుసుకొని జాగ్రత్తగా ప్రవర్తిస్తేగాని పని జరిగేలాగున లేదనుకున్నాడు. ఇలాంటి ఆలోచనలు బుర్రలో తిరుగుతుంటే కలత నిద్రలో కాలక్షేపం చేశాడు షైనులు.

సూర్యభగవానుడు అమాయకుల తెలివి తక్కువతనానికి నవ్వుల కిరణాలను విసురుకుంటూ అంబరవీధిని ప్రయాణం చేస్తున్నాడు. స్వార్థపరుల బుర్రలలో తోటి మానవులను వంచించే ఆలోచనలు అంతకంటే వేగంగా పరుగులు తీస్తున్నాయి. కాఫీలైన తరువాత షైనులు తీరికగా సోఫాలో కూర్చుని సుభద్రమ్మ గారితో మాట్లాడుతున్నాడు.

"ఈ సంసార పరిస్థితులు చూస్తుంటే యెలా విడిచి వెళ్ళనా అని ఆలోచిస్తున్నాను. బోలెడంత ఆస్తి వున్నది. మగదిక్కు లేదు. పోనీ యెక్కడైనా తగిన సంబంధం చూచి పిల్లకా మూడుముళ్లు వేయించకూడదూ?" అన్నాడు షైనులు.

"దాసుగారే చూస్తున్నారు. దాసుగారున్నంతవరకు మాకేమి భయంలేదు లెండి" అన్నది సుభద్రమ్మ.

"మనం కేవలం కావలసినవాళ్ళం కనుక చెబుతున్నాను. ఈ కాలంలో ఒకరినొకరు నమ్మేటట్టు లేదు. కాగితం కలం లేకుండా పాతిక ముప్పైవేలు ఆయనపరంగా వున్నాయంటే..." అని షైనులు అంటూవుండగానే ఆ మాటకు సుభద్రమ్మ అడ్డొచ్చి, "అలాంటి భయమేమీ లేదు లెండి. దాసుగారు లక్షాధికారులు. మన డబ్బు కావాలంటే ఇప్పుడు విసిరి పారేయగలరు" అన్నది. ఇంతలో వీధిలో గుర్రబ్బండి ఆగింది. సుభద్రమ్మ తలుపు చాటుకు వెళుతూ, "దాసుగారొస్తున్నా"రన్నది. దాసుగారు యింట్లో వచ్చి షైనులు గారిని, "సుభద్రమ్మ గారు లేరండీ? యెందుకో కబురు చేశారట" అన్నారు.

"ఉన్నానండీ, ఆ సోఫాలో కూర్చోండి" అన్నది సుభద్రమ్మ తలుపుచాటునుంచి.

"ఎందుకు రమ్మని కబురంపించారు?" అని అడిగాడు దాసుగారు. సుభద్రమ్మ దాసుగారికోసం కబురంపించింది తెలియక షైనులు కొంచెం గాబరాపడ్డాడు.

సుభద్రమ్మ తలుపుచాటునుంచి, "ఏం లేదు. వీరు మా బంధువులు. నిన్న వచ్చారు. మీకు పరిచయం చేద్దామని కబురంపించాను. ఈ భాగ్యానికి పనులన్నీ విడిచి పెట్టుకొచ్చారు కాబోలు! అన్నది.

"ఓహో! అలాగా! నమస్కారమండీ. తమ పేరు?" అని అడిగారు దాసుగారు.

చైనులు. "ఆదుకూరులో వుంటూంటాను. దాసుగారంటే తెలుసునా?" అన్నాడు చైనులు.

దాసుగారు "చిత్తం" అన్నారు.

"కర్కోటశాస్త్రిగారికీ మాకూ బాంధవ్యమే కాకుండా ప్రాణస్నేహితం" అన్నాడు చైనులు.

"అవును నవును. ఆదుకూరులో చైనులుగారని వొక బంధువున్నారని, ఆయనకు తనకు చాలా స్నేహితమని శాస్త్రిగారి వ్యవహారాలన్నీ మీరే చూస్తుండేవారని చాలాసార్లు వారు నాతో చెప్పారు" అన్నాడు దాసుగారు.

దాసుగారికి, కర్కోటశాస్త్రి తననుగురించి యిదివరకే చెప్పాడనటంతో చైనులుగారికి ముఖం నల్లగా పోయింది.

"అయితే మేము యిదివరకే పరిచితుల మన్నమాట" అన్నారు చైనులు.

దాసుగారు "చిత్తం" అన్నాడు.

"కర్కోటశాస్త్రిగారు పోయిన సంగతే నాకు తెలియదు. బోలెడంత ఆస్తి వున్నది. ఆడవాళ్ళు. వదిలి పెట్టి పోవడానికి కాళ్ళు రాకుండా వున్నాయి. అవతల నాకు చాలా పనులున్నాయి. ఏమి చెయ్యడానికి తోచడం లేదు" అన్నాడు చైనులు.

"అందర్నీ కాపాడే వాడు భగవంతుడు" అన్నాడు దాసుగారు.

"పోనీ ఆ పిల్లకు పెళ్ళిఅయినా అయి వుంటే అల్లుడైనా వాళ్ళనాన్న అండగా వుండే వాళ్లు. అదీ కాకుండానే పోయినాడు" అన్నాడు చైనులు మాటలో మాటకలుపుతూ.

వెంటనే సుభద్రమ్మ అందుకొని "నేను దాసుగారి కుమారునికి చేసుకోవాలనుకుంటుంటే వారు కాదంటున్నారు. పిల్లవాడు బుద్ధిమంతుడు. డాక్టరు పరీక్ష చదువుతున్నాడు" అన్నది.

ఈ మాటతో చైనులగారి ముఖంలో కత్తివేటుకు నెత్తురుచుక్క లేకుండా పోయింది. ఎలాగైనా తన కొడుకుకు సగళను చేసి సుభద్రమ్మగారి ఆస్తినంతా మింగివేయాలనుకొంటున్న చైనులుగారికి యిది బాంబు దెబ్బగా తగిలింది. కాని కొంచెం సేపులో తెప్పరిల్లుకొని, "ఎందుకు చేసుకోకూడదూ?" అన్నాడు నిమ్మళంగా.

"కాదు లెండి మీ శాఖ వేరు. మా శాఖ వేరు. అదీగాక శాస్త్రిగారు పోయ్యే సమయంలో ఈ కుటుంబాన్ని జాగ్రత్తగా చూస్తానని మాట యిచ్చాను. ఇపుడు నా కుమారునికి సగళను చేస్తే డబ్బుకోసం కక్కుర్తిపడ్డానని అపవాదు వస్తుంది. యెక్కడైనా మీ శాఖలోనే చూద్దాం లెండి" అన్నాడు దాసుగారు.

"శాఖ కేమైనప్పుడేలా లెండి" అన్నాడు చైనులు నాసికలోనుంచి తెప్పరిల్లుకుంటూ.

"దాని నాన్నగారు ఈ శాఖలకేమిటికి, దాసుగారి అబ్బాయికే యిచ్చి చెయ్యాలనుకుంటుండేవారు. చివరకూడా అదే చెప్పారు" అన్నది సుభద్రమ్మ.

చైనులగారి హృదయం కుడితితొట్టిలోని చేపలాగ గిజగిజలాడింది. "ఆ పిల్లకేం. దానికి సంబంధాలు లేకపోతాయా?" అన్నాడు మెల్లిగా.

"సరే వస్తాను శలవు" అని దాసుగారు వెళ్ళిపోయ్యారు. సుభద్రమ్మ యింట్లోకి వెళ్ళింది. తన కొడుకుకు సగళ నిమ్మని అడగడం యెలాగో చైనులకు తోచడం లేదు. ఇంతా కదిలించి అడిగితే పిల్లవానిని చూడకుండా పెళ్ళి స్థిరపరచుకుంటారా అనిపించింది. ఏమి చెయ్యాలో యెలా మొదలెట్టాలో తోచక తికమక లౌతున్నాడు చైనులు.

సుభద్రమ్మ యింట్లోకి వెళ్ళి వంటలక్కతో, "ఈయన యెన్నాళ్ళుంటాడో యేమో తెలియడంలేదు. మగ ఆడ కాకుండా పరాయి మగవాళ్ళను యింట్లో పెట్టుకొని యెన్నాళ్ళని గడపగలం. చూస్తూ చూస్తూ ఒక పెద్ద మనిషిని యెలా వెళ్ళమనడమూ" అని మధనపడుతున్నది.

హాలులో చైనులుగారు సోఫాలో కూర్చుని కర్కోటశాస్త్రిగారు వీలునామా యేమీ రాయకుండా పోయినాడుగదా! ఒకవేళ యెలాగో సుభద్రమ్మను ఒప్పించి, తన కొడుకును తగువైన జాగ్రత్తలో వుంచి, సగళా తన కొడుకుల వివాహం జరిపించినా తరువాతైనా తన కుమారుని విషయం బయటపడితే ఆ స్తి తనకు దక్కనిస్తుందా? లేక సుభద్రమ్మనే యేదో వొకలాగున బుట్టలో వేసుకుందామంటే ఆమె దాసుగారిని తప్ప మరెవ్వరినీ నమ్మేలాగున లేదు. ఇప్పుడెలా చెయ్యడమా అని తర్క వితర్కాలు జరుపుకుంటున్నాడు.

కాలచక్రం మాత్రం వీళ్ళ నిర్ణయాలకోసం ఆగడం లేదు. రోజులు గడచిపోతున్నాయి. ఒక రోజున సుభద్రమ్మ యేదోవిధంగా చెప్పేదామనుకొన్నది. చైనులు కూడా యేదో వొలాగున తేల్చుకొందామనుకున్నాడు. ఆ నాడు చైనులు భోంచేస్తుంటే సుభద్రమ్మ, "పాపం! ఇల్లు విడిచిపెట్టి చాలా రోజులైనట్టున్నది. అక్కడ మీ వ్యవహారాలు ఎలా వున్నాయో!" అన్నది.

చైనులుగారా మాట నందుకొని, అదే ఆలోచిస్తున్నాను. అయినా భయంలేదు నా కుమారుడు ఆనందం దిద్దుకపోగలడు. వాడు "లా" పరీక్ష యిచ్చి యింటికొచ్చాడుగా. చాలా యోగ్యుడు. పైపెచ్చు కవి కూడాను. వాడికి మధ్య జరిగిన సంగీత పోటీలలో మొదటిబహుమానం వచ్చింది. కుటుంబ వ్యవహారమంతా చాలావరకు వాడే నిగ్రహిస్తున్నాడు. మాకున్న మూడువందల యెకరాలమీద అజమాయిషీ అంతా వాడే చేస్తున్నాడు. అయినా వచ్చినపని అయిపోయింది కదా వెళ్దామనే అనుకుంటున్నాను" అన్నాడు లౌక్యంగా.

మాటలో మాట కలిపి చైనులు తన కుమారుని గురించి, ఆ స్తిపాస్తులను గురించి చేసిన వర్ణన సుభద్రమ్మ మనస్సులో బాగా నాటింది.

"మీ అబ్బాయి "బి. ఎల్.", ప్యాసైనాడా! నాకు తెలియనే తెలియదే" అన్నది సుభద్రమ్మ ఆశ్చర్యకరంగా చూస్తూ. కొంచెం ఆగి, "పిల్లవాడెలా వుంటాడు?" అని అడిగింది.

"అంతా వాళ్ళ అమ్మ పోలిక. సన్నగా పొడవుగా వుంటాడు. నేను కొంచెం నలుపైనా వాళ్ళమ్మ పచ్చటి పసిమి" సుభద్రమ్మ అంతా విని యేదో ఆలోచించుకుంటూ వెళ్ళిపోయింది.

దాసుగారు వారి యింట్లో, హాలులో కూర్చొని యేదో రాసుకుంటున్నారు. ఆయన భార్య సుభద్రమ్మగారు వచ్చిందని హెచ్చరించి పోయింది. వెంటనే దాసుగారు లేచి పోయి, "ఏం ఇలా వచ్చారు. చైనులుగారున్నారా?" అన్నారు.

"ఆ! వున్నారు. మీతో ఒక విషయం చెప్పాలని వచ్చాను. చైనులుగారికి 'బి.ఎల్.' ప్యాసైన కొడుకు వున్నాడట. చాలా మంచివాడని, అందగాడని ఆయన చెబుతున్నాడు. పోనీ ఆ పిల్లవాడిని మన అమ్మాయికి ఆలోచించకూడదా?" అన్నది సుభద్రమ్మ ఆదుర్దాగా.

దాసుగారు తలవంచుకొని, ఈయనఎందుకు వచ్చాడా అని యిన్ని రోజులుగా ఆలోచిస్తున్నాను. ఇప్పుడు బోధపడింది. ఈయనను గురించి కర్కోటశాస్త్రిగారు చాలాసార్లు యెవరికైనా నాయిల్లు చేర్చవచ్చుగాని, ఆదుకూరులోవున్న మా దూరపు బంధువు చైనులును మాత్రం చేర్చకూడదు అంటుండేవాడు. ఎందుచేత అలా అంటుండేవాడో నాకు తెలియదు. అదీగాక ఆ విషయాన్ని గురించి అంతగా చర్చించవలసిన అవసరం కూడా నాకు కలగలేదు. సరే కానివ్వండి అంతగా అయితే పిల్లవానిని చూచిన తరువాత మాట్లాడుదాము" అన్నాడు. దాసుగారి మాటలకు సుభద్రమ్మ కొంచెం నిస్పృహపోయి శెలవు తీసుకొని వచ్చేసింది.

చైనులుగారిని గురించి తన భర్త అన్న మాటలు ఆమెను చాలా కలవరపెట్టాయి.

# దాక్కోడానికి

రైల్వే ప్లాట్‌ఫారంమీద నుంచున్న ముగ్గురు వనితలనూ యెగా దిగా చూస్తూ రైల్వే పోర్టరు యిలా అన్నాడు:

"ఈ రాత్రి టెలివిజన్‌లో పాడిన వారు మీరు ముగ్గురే కాదూ?"

"అవునండీ" అందొక వనిత.

"మీరిప్పుడెక్కడికి వెడుతున్నారు?"

"ఇప్పుడే స్కాట్లండు ఉత్తర భాగానికి వెళ్ళాలనుకుంటున్నాము" అందామె.

పోర్టరు 'హు!' అంటూ యిలా అన్నాడు:

"అది దాక్కోడానికి మంచి చోటే ననుకుంటాను."

ఒకవైపున ఆయన యింట్లోనుంచి వెళ్ళిపోతే బాగుండునని తోస్తున్నది. మరోవైపున ఆనందానికి సరళనిచ్చి పెళ్ళిచేస్తే బాగుంటుందని అనిపిస్తున్నది. ఇలా ఆశా నిరాశల మధ్య సుభద్రమ్మ నలిగిపోతూ ముందు పెళ్ళి సంగతెలా వున్నా శైనులుగారిని పంపించడానికే నిశ్చయించుకున్నది, ఆయన మంచి చెడ్డలేవీ తెలియవు గనుక.

ఆరోజు సాయంత్రం శైనులుగారు మామూలుగా షికారుకు వెళ్ళాడు. వీధి తలుపు వేసుకొని సుభద్రమ్మ యింట్లోకి వెళ్ళిన కొంతసేపటికి యెవరో పెద్ద శబ్దంతో తలుపు తడుతూ,

"నాన్నా! నాన్నా!" అని కేకలు పెడుతున్నారు. సుభద్రమ్మ హడావుడిగా వెళ్ళి తలుపుతీసి చూచింది. ఒక కుర్రవాడు పంచరంగుల చొక్కా తొడుక్కొని, చేతిలో ఒక సంచీ పట్టుకొని లోపలకొచ్చి వెర్రివానిలాగున ఆ యిల్లంతా నాలుగు మూలల చూస్తూ నిలుచున్నాడు. అతని చూపులకు సుభద్రమ్మ కూడా కొంచెం భయపడ్డది. మళ్ళీ కొంచెం ధైర్యం చిక్కపట్టుకొని,

"ఏం కావాలి? యెవరు కావాలి నీకు?" అని అడిగింది.

అతను, "ఇది కర్కొటశాస్త్రిగారి ఇల్లేనా? ఇక్కడికి శైనులుగారు రాలేదా? నేను ఆయన కుమారుడను ఆనందాన్ని" అన్నాడు.

"ఓహో! అలాగా! కూర్చో నాయనా! బయటకు పోయినారు వస్తారు" అన్నది సుభద్రమ్మ యేదో సంతోషంతో.

అతను మాట వినిపించుకోకుండానే, "పదిహేను రోజుల క్రిందట వచ్చాడు. అక్కడనే నేమయిపోవాలి?" అని దబాయించి మాట్లాడుతుంటే సుభద్రమ్మకు చాలా భయవేసి, యింట్లోకి వెళ్ళి జానకితో దాసుగారిని వెంటనే రమ్మని కబురంపించింది.

దాసుగారు హడావుడిగా వచ్చేసరికి ఆనందం సోఫాలో కూర్చుని ఒంటరిగా యేదో గొణుక్కుంటున్నాడు. దాసుగారు కొంచెం గాబరాపడి పక్క సోఫాలో కూర్చొని, "యెప్పుడొచ్చావు బాబూ!" అన్నాడు.

ఆనందం ఆ మాట వినిపడనివానివలె "మా నాన్న యిప్పుడెక్కడికి వెళ్ళాడు, ఇన్నాళ్ళు యిక్కడుంటే నాకు డబ్బు యేలాగనుకున్నాడు, అంతమాత్రం తెలియదూ, పోనీ మీరైనా చెప్పకూడదూ? అంతా వొకటే. యింట్లో వుండే ఆవిడ కూడా తన విలాసాలకు, సినిమాలకు డబ్బు ఖర్చుచేస్తుంది కాని నాకు ఒక్క దమ్మిడీ కూడా యివ్వదు. యేమి చెయ్యాలి?" అని తన ధోరణేదో తాను సాగించాడు.

దాసుగారు ఆనందాన్ని కొంచెం నిదానించి చూచి, "యేం చదువుకొంటున్నావు బాబూ!" అని అడిగాడు.

"పార్కుకు వెళ్ళాడంటున్నారా?" అన్నాడు ఆనందం.

దాసుగారు పెద్దగా "యేమి చదువుకొంటున్నావు?" అన్నాడు.


"చదువా? థర్డుఫారం చదువుతుండగా మా అమ్మ చనిపోయింది. తరువాత యింకో ఆమె యెవరో మా యింట్లో వుంటూ వున్నది. ఆమెకు నాకు సరిపడక చదువు మానేశాను. తరువాత మా నాన్న నాకు పిచ్చని యెక్కడో హాస్పిటల్‌లో వుంచాడు. నాకేమి పిచ్చి? చెప్పండి? ఆ యింట్లో వున్నానిడకు నాకూ సరిపడక నేను కేకలేస్తుంటే నాకు పిచ్చని పేరు పెట్టాడు మా నాన్న. ఇదీ వొకందుకు మంచిదే ననుకొని మా నాన్నను నాలుగైదుసారులు బాగా వుతికాను. అంతటితో ఆయన పిచ్చి వదిలింది" అని నవ్వసాగాడు. "ఇప్పుడొస్తాడుగా చూడండి మన తడాకా. మీరేదైనా మాట్లాడితే కొంచెం పెద్దగా మాట్లాడండి. వినపడదు" అని మళ్ళీ యేదో గొణుగుకుంటూ కూర్చున్నాడు ఆనందం.

సుభద్రమ్మగారిని తన కుమారుడి విషయంలో చెప్పిందంతా నమ్మిందనుకొని, ఆ రాత్రికి పెళ్ళి విషయంలో యేదో వొకటి నిశ్చయించేసుకొని వెళ్ళొచ్చునుకొంటూ శైనులుగారు గుమ్మమెక్కుతుంటే ఆనందం దివాలున లేచిపోయి, "చూచావా నాన్నా! వచ్చేశాను చూచావా!" అని స్వాగతం చెప్పాడు. తలవనితలంపుగా ఆనందాన్ని అక్కడ చూడడంతో నిలువునా నీరైపోయినాడు శైనులు. నోట మాటరాక అందరికీ గుడ్లప్పచెప్పాడు. "ఏమంటావు నాన్నా! నాకు పిచ్చేనంటావా! యేమండీ! మీరు చెప్పండి, నేను పిచ్చివాడినైతే రైలులో టికెట్టు కొనుక్కొని యిక్కడికెలా వచ్చాను, చెప్పండి. మా యింట్లో వున్నా నాకు పిచ్చంటారు. పిచ్చేనా! నాన్నా!" అన్నాడు ఆనందం.

దాసుగారికి శైనుల స్వార్థపరత్వానికి, కుత్రాలోచనకు, సాహసానికి పట్టరానంత కోపం వచ్చింది. "ముందు మీ పిచ్చివాడిని తీసుకొని బయటకు వెళ్ళండి" అని కేక పెట్టాడు. "ఇంక మీ బంధుత్వం చాలు, దయచేయండి" అన్నది సుభద్రమ్మ. పాపం! శైనులుగారు ఆనందాన్ని వొక చేత్తో పట్టుకొని రెండవ చేతితో పెట్టె బెడ్డింగు తీసుకొని వీధిలోకి వచ్చాడు.

వాళ్ళు వెళ్ళిన తరువాత దాసుగారు "చూశారా! సుభద్రమ్మగారూ, ప్రపంచమెలా నడుస్తున్నదో!" అంటూ వెళ్ళాడు.

సుభద్రమ్మ అంతా వెళ్ళిపోయిన తరువాత, "ఇంతకూ మా అమ్మాయి రాత మంచి" దనుకొన్నది. కొన్నాళ్ళకు దాసుగారి కుమారునికి సరళకు వివాహమైందని వినికిడి. ✱



**Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras.**